క్లుప్తంగా

చెన్నారంలో అర్ధరాత్రి దొంగల రెక్కీ?

నేలకొండపల్లి: మండలంలోని చెన్నారంలో శుక్రవారం అర్ధరాత్రి కొందరు వ్యక్తులు చోరీ చేసేందుకు వచ్చినట్లు తెలిసింది. ఈమేరకు నలుగురు ఆటోలో వచ్చినట్లు తెలుస్తుండగా, గ్రామానికి చెందిన గంగరాజు మూత్ర విసర్జన కోసం బయటకు రావడంతో ఇద్దరు కనిపించారు. ఎవరని ప్రశ్నించగా ఆటోలో పెట్రోల్ అయిపోందని చెప్పారు. ఆతర్వాత జక్కేపల్లి వైపు వెళ్లిపోగా మరికాసేపటికే ఆటో అదే వీధి వద్దకు వచ్చినట్లు గుర్తించిన గంగరాజు డయల్ 100తో పాటు గ్రామస్తులకు ఫోన్ చేశాడు. ఇంతలోనే ఇంకో వీధి నుంచి మరో ఇద్దరు కంగారుగా ఆటోలో ఎక్కి పరారయ్యారు. ఆతర్వాత పోలీసులు చేరుకుని వివరాలు ఆరా తీశారు.

ఎంపీని కలిసిన విద్యుత్ ఎస్ఈ



ఎంపీని సన్మానిస్తున్న ఎస్ఈ శ్రీనివాసాచారి

ఖమ్మంవ్యవసాయం: ఖమ్మం ఎన్పీడీసీఎల్ సర్కిల్ ఎస్ఈగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఇనుగుర్తి శ్రీనివాసా చారి శనివారం ఎంపీ రఘురాంరెడ్డిని కలిసి శాలువా కప్పి పూల మొక్కను అందించారు. ఎస్ఈ వెంట ఖమ్మం టౌన్ ఆపరేషన్స్ డీఈ నంబూరి రామారావు తదితరులు ఉన్నారు.

ధర్నాను విజయవంతం చేయాలి

కూసుమంచి: భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈనెల 28న ఢిల్లీలోని పార్లమెంట్ భవనం ఎదుట ఏఐటీయూసీ ఆధ్వర్యాన నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి గుండెపొంగు మల్లేష్, సీపీఐ మండల కార్యదర్శి భూక్యా నర్సింహా కోరారు. ఈ మేరకు శుక్రవారం ధర్నా పోస్టర్లను విడుదల చేసి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు.

రవన్న వర్ధంతిని..

ఈనెల 11న ఖమ్మంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో నిర్వహించనున్న రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) వర్ధంతి సభను విజయవంతం చేయాలని న్యూడెమోక్రసీ నాయకులు బజ్జూరి వెంకట్రామిరెడ్డి, చెరకుపల్లి వీరయ్య కోరారు. ఆదివారం ఖమ్మంలోని రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో మాస్‌లైన్ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహిస్తున్నట్లు నాయకులు బందెల వెంకయ్య, తిమ్మిడి హనుమంతరావు తెలిపారు.

కల్యాణ మహోత్సవం ప్రారంభం

కామేపల్లి: మండల పరిధిలోని పండితాపురం గ్రామ శివారులో వేంచేసిన శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి కల్యాణ మహోత్సవ ఉత్సవాలు శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అర్చకులు సుగంధ రామలింగేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఆలయానికి తోరణాలంకరణ, స్వామి వారిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అఖండ దీపారాధన, అభిషేకాలు చేశారు.

స్థల ఆక్రమణకు రెచ్చగొట్టిన వ్యక్తిపై కేసు

రఘునాథపాలెం: ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించేలా సోషల్ మీడియా ద్వారా రెచ్చగొట్టిన వ్యక్తిపై రఘునాథపాలెం తహసీల్దార్ జి.లూధర్ విల్సన్ ఫిర్యాదుతో శనివారం కేసు నమోదు చేసినట్లు సీఐ ఉస్మాన్ షరీఫ్ తెలిపారు. సీపీఎం కార్యకర్త అయిన సైదులు రఘునాథపాలెం మండలంలోని పువ్వాడ ఉదయ్‌నగర్ కాలనీలోని ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకోవాలని సోషల్ మీడియా ద్వారా పిలుపునిచ్చారు. ఈమేరకు తహసీల్దార్ ఫిర్యాదుతో కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు.

గురుకులంలో విద్యార్థిని కరిచిన ఎలుక

రఘునాథపాలెం: రఘునాథపాలెంలోని బీసీ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థిని ఎలుక కరిచిన ఘటన వెలుగులోకి వచ్చింది. పాఠశాలలో విద్యార్థిని ఇటీవల ఎలుక కరవగా, ఆయనను చూసేందుకు వచ్చిన తల్లిదండ్రులు శనివారం గుర్తించారు. ఈ విషయమై తమకు ఎందుకు సమాచారం ఇవ్వలేదని వారు సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది.

నగరంలో సినిమాలు

తిరుమల	సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు
వినోద	ఛావా
సాయిరాం	రాక్షస
ఆదిత్య	కింగ్‌స్టన్
శ్రీనివాస	శబ్దం

- ఖమ్మం గాంధీచౌక్



గోడలపై పెయింటింగ్‌లు





రంగులు, బొమ్మలతో సిద్ధమైన అంగన్‌వాడీ కేంద్రం

సొబగులు దిద్దుకుంటూ..

సండే స్పెషల్

అందంగా, ఆహ్లాదకరంగా అంగన్‌వాడీలు

- రూ.10 లక్షలతో మోడల్ కేంద్రాలుగా అభివృద్ధి
- భవనాలకు మరమ్మతులు, పిల్లలకు ఆసక్తి పెంచేలా బొమ్మలు
- అన్ని వసతులతో రూపుదిద్దుకుంటూ..

ఖమ్మంఅర్బన్: నెలక్రితం వరకు శిథిలమై, చినుకు వస్తే గదుల్లోనే చిత్తడిగా మారి అధ్వానంగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రానికి అపూర్వవైభవం దక్కింది. ఖమ్మం నగరంలోని 5వ డివిజన్‌లో రెండు అంగన్‌వాడీ కేంద్రాలుగా కొనసాగుతున్న కేంద్రాన్ని మున్సిపల్ సాధారణ నిధులు నుంచి ఖమ్మంలోనే ఒక మోడల్ అంగన్‌వాడీగా తీర్చిదిద్దాలని అధికారులు శ్రీకారం చుట్టారు. స్లాబ్ లీకులు, గోడల పాకుడు, ఫ్లోరింగ్ దెబ్బతిన్న కేంద్రాన్ని అందంగా తీర్చిదిద్దుతున్నారు. రూ.10 లక్షల సాధారణ నిధులు మంజూరు చేశారు. స్లాబ్‌కు మరమ్మతులు చేసి, గోడలకు అందమైన రంగులు వేసి వాటిపై చిన్నారులకు విజ్ఞానపరంగా ఉపయోగపడే అందమైన పెయింటింగ్, అర్థాలు తెలిసే విధంగా చిత్రాలు, రాతలతో ఎందో అందంగా తయారుచేస్తున్నారు.

వేగంగా పనులు..

యూపీహెచ్ కాలనీలోని అంగన్‌వాడీ సెంటర్–4, సెంటర్–6 లను ఈ అవరణంలో కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం రెండు కేంద్రాల్లో కలిపి మొత్తం 40 మంది చిన్నారులు వారితో పాటు, గర్భిణులు, బాలింతలు నిత్యం వచ్చి పోతుంటారు. ప్రస్తుతం అంగన్‌వాడీ సెంటర్–6లో పని చేస్తున్న కె.సునీత సెంటర్–4 అదనంగా ఇన్‌చార్జి బాధ్యతలు చేస్తున్నారు. నగరంలో మోడల్ అంగన్‌వాడీలుగా తీర్చిదిద్దడానికి తొలి విడుతలో 5వ డివిజన్, 60 డివిజన్‌లో ఎంపిక చేయగా 5 డివిజన్‌ల్లో పనులు పూర్తి కావడానికి వచ్చాయి. ఇటీవల కమిషనర్ అభిషేక్ అగస్త్య పరిశీలించారు. మరిన్ని సూచనలు చేసి పనులు వేగంగా పూర్తి చేయాలని ఇంజనీర్లకు సూచనలు చేశారు.

పెయింటింగ్‌లు, ఆటవస్తువులతో..



కేంద్రం ఆవరణలో జారుడు బల్ల..

కేంద్రాలకు వచ్చే చిన్నారులకు, గర్భిణులకు, బాలింతలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేలా మినరల్ వాటర్ ప్యూరీఫైడ్ ట్యాంక్ సైతం అమర్చనున్నారు. కుర్చీలు, గదుల్లో ఫ్యాన్‌లు, నూతన వైరింగ్‌తో అందంగా తయారు చేస్తున్నారు. అంగన్‌వాడీలోనే చిన్నారులు ఆటలాడుకునే విధంగా ఆటవస్తువులు, జారుడు బల్లా, ఉయ్యాల అందుబాటులో ఉంచారు. ఇంకా అంగన్‌వాడీ గదుల్లోకి సిమెంట్ కాంక్రీటు ఫ్లోరింగ్ పనులు సాగుతున్నాయి. అంగన్‌వాడీ భవణానికే కాకుండా చుట్టూ కాంపౌండ్ వాల్‌కు సైతం అందమైన అర్థం తెలిసే విధంగా పెయింటింగ్‌లతో ఎంతో ఆకర్షణగా తీర్చిదిద్దారు. భవనం అందాలు చూసి కేంద్రాలకు వచ్చే వారి సంఖ్య రానున్న రోజుల్లో పెరగడంతోపాటు, వచ్చే చిన్నారులు మారాం చేయకుండా ఎప్పుడు బడిబాట పట్టాలా అనే ఎదురు చూసేలా తీర్చిదిద్దారు. నెల క్రితం అంగన్‌వాడీ కేంద్రాన్ని చూసిన వారు ఇప్పుడు చూస్తే ఇది ఎక్కడ నుండి వచ్చింది అన్నట్లుగా ఆశ్చర్యంగా చూడాల్సిందే.

పిల్లలు ఆసక్తిగా వచ్చేలా..

గతంలో ఉన్న భవనం, ఇప్పుడు భవనం చూస్తే మాకే ఆశ్చర్యం కలుగుతుంది. విద్యార్థులు మారాం చేయకుండా తరగతి గదిలో కూర్చోనే విధంగా ఆధునికీకరణ ఎంతో ఉపయోగపడుతుంది. గదులు, వాల్ పెయింటింగ్‌లు, విజ్ఞానం తెలిపే విధంగా బొమ్మలు, రాతలు, ఆటలకు ఉపయోగపడే పరికరాలు ఏర్పాట్లు చిన్నారులను ఆకట్టుకునేలా బాగున్నాయి.

– కె.సునీత అంగన్‌వాడీ టీచర్

వేగంగా పనులు..

నగరంలో మోడల్ అంగన్‌వాడీ భవనంగా తయారు చేసేందుకు ఉన్నతాధికారుల నిధులు మంజూరి చేశారు. వారి సూచనల మేరకు డీజైన్ ప్రకారం పనులు సాగిస్తున్నాం. చాలా వరకు పనులు పూర్తి కావడానికివచ్చింది. భవనం మొత్తం మరమ్మతులు చేసి రంగులు వేసి, పెయింటింగ్‌లతో తయారు చేస్తున్నాం. తాగునీరు, టాయిలెట్స్, ఆట వస్తువులు తదితర పనులు పూర్తి కావచ్చాయి.

– షేక్ యాకూబ్‌అలీ, ఇంజనీర్

బీసీ పోరాటాన్ని ఉధృతం చేయాలి



మాట్లాడుతున్న వెంకటరమణ యాదవ్

ఖమ్మం మామిళ్లగూడెం: రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి చట్టబద్ధంగా క్యాబినెట్ ఆమోదం తెలపడం శుభ సూచికమని, దీనితో పోరాటాన్ని ఉధృతం చేయాలని తెలంగాణ బీసీ జేఏసీ చైర్మన్ పెరుగు వెంకటరమణ యాదవ్ పిలుపునిచ్చారు. శనివారం ఖమ్మం స్టేషన్‌రోడ్‌లో ఓ హోటల్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన బీసీ సదస్సులో ఆయన మాట్లాడారు. తొలుత అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మాతా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాలర్వంచ రామారావు, కత్తి నెహ్రూ గౌడ్, చేకూరి చైతన్య, నరేందర్, స్వర్ణ కుమార్, గరిడేపల్లి సత్యనారాయణ, చల్ల హనుమంతు, సోమరాజు, ప్రొఫెసర్ రమేష్, రిటైర్డ్ ఎంపీడీఓ కొండ పద్మ, మేకల సుగుణరావు, కోటేష్ యాదవ్, పద్మాచారి, అమరయ్య, ఏడుకొండలు, గోపాల్ రావు, నాగేశ్వరరావు, చంద్రశేఖర్, తిరుపతిరావు, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కూలీల సంఖ్య మరింత పెంచాలి



కూలీలకు కూల్‌డ్రింక్ ఇస్తున్న ఎంపీడీఓ

నేలకొండపల్లి: ఉపాధి పనులు చేసే చోట వారికి కనీస సౌకర్యాలు కల్పించాలని, కూలీల సంఖ్య ను మరింత పెంచేలా చూడాలని ఎంపీడీఓ ఎం.యర్రయ్య సిబ్బందిని ఆదేశించారు. మండలంలోని అమ్మగూడెం గ్రామంలో జరుగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను ఎంపీడీఓ యం.యర్రయ్య శనివారం పరిశీలించారు ఉపాధి పనుల వద్దకు వెళ్లి కూలీలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు ఎంపీడీఓ స్వయంగా కూలీలకు కూల్‌డ్రింక్స్ అందించారు. ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఈసీ శేషగిరిరావు, క్షేత్ర సహాయకురాలు పద్మ తదితరులు పాల్గొన్నారు.

రవన్న ఆశయ సాధనకు కృషి

తిరుమలాయపాలెం: విప్లవోద్యమ నేత రాయల సుభాష్‌చంద్రబోస్(రవన్న) ఆశయాల సాధనకు పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఆవునూరి మధు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని పిండిప్రోలులో రాయల సుభాష్‌చంద్రబోస్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. నాయకులు శ్రీనివాస్, విప్లవ కుమార్, మందుల రాజేంద్రప్రసాద్, వెంకట్రామిరెడ్డి, వెంకన్న, రమేష్, వీరస్వామి అచ్చ ఉప్పలయ్య, నాగయ్య, బ్రహ్మాచారి, షబ్బీర్, లింగయ్య పాల్గొన్నారు.

సైన్స్ ఫెయిర్..

ఖమ్మం సహకారనగర్: బేబిమూన్ పాఠశాలలో శనివారం సైన్స్‌ఫెయిర్ నిర్వహించారు. ఎస్‌బీ, ఏఆర్ ఇన్‌స్పెక్టర్లు రాజారెడ్డి, అనోక్, సురేష్ ఎగ్జిబిట్లను తిలకించారు. కరస్పాండెంట్ కేసా వీరన్న, డైరెక్టర్ కేసా భాస్కర్, ఉపాధ్యాయులు ఉన్నారు.

మాజీ సర్పంచ్‌కు అవార్డు



అవార్డు అందుకుంటున్న లూసీ

కామేపల్లి: తెలంగాణ యునైటెడ్ క్రిష్టియన్ అండ్ మాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమంలో మండలంలోని ముచ్చర్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జాటోతు జాయ్ లూసి రాష్ట్ర అవార్డు అందుకున్నారు. ఈ మేరకు సినీ నటుడు సుమన్ చేతుల అవార్డును అందజేశారు. 15 ఏళ్లుగా సేవా కార్యక్రమాలు చేపట్టినందుకుగాను అవార్డును అందించినట్లు ఆమె తెలిపారు.

‘రాయల’ సేవలు మరువలేనివి



రాయల విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న గుమ్మడి నర్సయ్య

తిరుమలాయపాలెం: పేద ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూనే గ్రామాభివృద్ధిలో పంచుకుంటూ మరోపక్క పార్టీ అభివృద్ధి కోసం తపించిన రాయల నాగేశ్వరరావు సేవలు మరువలేనివని ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే, మాస్‌లైన్ రాష్ట్ర నాయకుడు గుమ్మడి నర్సయ్య తెలిపారు. మండలంలోని పిండిప్రోలులో రాయల నాగేశ్వరరావు ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించాక మాట్లాడారు. సుదీర్ఘ కాలం సర్పంచ్‌గా, ఎంపీటీసీగా సేవలందించిన నాగేశ్వరరావును ప్రజలు మరిచిపోరని చెప్పారు. కాగా, ఆదివారం ఖమ్మం రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే రాయల సుభాష్ చంద్రబోస్ వర్ధంతి సభను జయప్రదం చేయాలని కోరారు. ఈసమావేశానికి పులుగుజ్జు వెంకటస్వామి అధ్యక్షత వహించగా రమ, గుర్రం అచ్చయ్య, పుసులూరి నరేందర్, కమ్మకోమటి నాగేశ్వరరావు, బందెల వెంకయ్య, తిమ్మిడి హన్మంతరావు, సోమనపల్లి వెంకటేశ్వర్లు, ఆరంపల వెంకన్న, శివలింగం, ఎడ్లపల్లి నవీన్, రాయల రవికుమార్, జి.రామయ్య, మళీదు నాగేశ్వరరావు, కోలేటి నాగేశ్వరరావు, సరోజిని, రాయల రాజా తదితరులు పాల్గొన్నారు.

‘విద్యాక్షేత్ర’ వార్షికోత్సవం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న డీఈఓ తదితరులు

ఖమ్మం సహకారనగర్: నగరంలోని విద్యాక్షేత్ర పాఠశాల మొదటి వార్షికోత్సవాన్ని శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ సామాజిక వేత్త పల్లె సృజన వ్యవస్థాపకులు బ్రిగ్రేడియర్ పి.గణేశం, డీఈఓ ఈ.సోమశేఖర శర్మ, విద్యావేత్త గీతావాటల్స్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సౌభాగ్య, డైరెక్టర్ భారతి చెరుకూరి పాల్గొన్నారు.

అన్నదానం

ఖమ్మంరూరల్: మండలంలోని ఏదులాపురం పరిధిలోని కోతులగుట్ట సబ్‌స్టేషన్ ఏఈ జిల్లా ప్రభాకర్‌రావు తన కుమారుని పుట్టినరోజు వేడుకలను పెదతండాలోని మెఫీ మానసిక దివ్యాంగుల కేంద్రంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం దివ్యాంగులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, మెఫీ నిర్వాహకురాలు ప్రమీల, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఫేర్‌వెల్ డే..



కేక్ కట్ చేస్తున్న చైర్‌పర్సన్ నిష్టాశర్మ తదితరులు

ఖమ్మంక్రైం: శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో శనివారం పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్‌పర్సన్ నిష్టా శర్మ మాట్లాడుతూ.. విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలను సన్మానించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు.

అయ్యప్ప స్వామి ఆలయంలో 16న ప్రతిష్ఠాపన



వేడుకల కరపత్రాలు ఆవిష్కరిస్తున్న చైర్మన్, సభ్యులు

ఖమ్మంఅర్బన్: ఖమ్మం బైపాస్ రోడ్డులోని 10వ డివిజన్ చైతన్యనగర్‌లో రూ.4కోట్లకు పైగా వ్యయంతో నిర్మించిన శ్రీ ధర్మశాస్త్ర(అయ్యప్ప స్వామి) ఆలయం ప్రారంభోత్సవ వేడుకలు సోమవారం నుండి ప్రారంభం కానున్నాయి. ఈమేరకు ఆలయ ఆవరణలో కమిటీ చైర్మన్ మేకల హన్మంతరావు శనివారం కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. సోమవారం నుంచి ఈనెల 22 వరకు ఉత్సవాలు జరగనుండగా, 16న విగ్రహాలు, 17న ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన ఉంటుందని తెలిపారు. ఈమేరకు భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్పొరేటర్లు చావా మాధురినారాయణరావు, సరిపూడి రమాసతీష్, దేవాలయ ట్రస్ట్ సభ్యులు వెంపటి సత్యనారాయణ, అట్లూరి మధు, ఆలశ్యం నారాయణరావు, టీ.వీ.పుల్లం రాజు, సరిపూడి నాగేశ్వరరావు, వేజండ్ల రవీంద్రబాబు, నల్లమల సత్యంబాబు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

ఘనంగా మహిళా దినోత్సవం

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని పలువురు అభిప్రాయపడ్డారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు రంగాల్లో రాణిస్తున్న మహిళలను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా పలు చోట్ల మహిళలకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

– సాక్షి నెట్‌వర్క్



ఖమ్మం సహకారనగర్: టీజీఓ ఆధ్వర్యంలో క్రీడా పోటీలను పర్యవేక్షిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీజ



టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో..



ఖమ్మంవ్యవసాయం: మహిళా వ్యవసాయ శాఖ అధికారులకు సత్కారం



ఖమ్మంవన్‌టౌన్: కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో..



ఖమ్మంమయూరిసెంటర్: కేక్ కట్ చేస్తున్న మేయర్ నీరజ, కార్పొరేటర్లు



లకారం వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో..



ఖమ్మంక్రైం: రైల్వే పోలీసుల ఆధ్వర్యంలో..



నేలకొండపల్లిలో..



ఖమ్మంగాంధీచౌక్: కేక్ కట్ చేస్తున్న ఎస్‌బీఐ మహిళా ఉద్యోగులు



కూసుమంచిలో..



కామేపల్లిలో..



ఖమ్మం మామిళ్లగూడెం: వన్‌టౌన్ పీఎస్‌లో మహిళా కానిస్టేబుళ్లకు సన్మానం..



ఖమ్మంరూరల్: సొసైటీ కార్యాలయంలో..



తిరుమలాయపాలెం: సుబ్లేడులో..



రెజొనెన్స్ శ్రీనగర్‌లో కేక్ కట్ చేస్తున్న డైరెక్టర్లు కృష్ణవేణి, శ్రీధర్‌రావు



ఖమ్మంఅర్బన్: బొమ్మ కాలేజీలో మహిళా అధ్యాపకులకు సన్మానం..